# పరిచయం

# కత్తి పద్మారావు



*ఆయన ఒక మహోన్నత శిఖరం.*

*మానవత్వపు పరిమళం.*

*మహా మేధావి.*

*ఆయన ఎందరో జీవితాలకు వెలుగు.*

*ఆశావాద దృక్పథం*

*హాస్య చతురోక్తుల మందహాసం*

*ఆయనే కత్తి పద్మా రావు గారు*



భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్‌కి చెందిన దళిత కవి, పండితుడు మరియు ఉద్యమకారుడు. 1985లో ఆ రాష్ట్రంలోని తీర ప్రాంతంలో జరిగిన కారంచేడు ఊచకోత తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో దళిత ఉద్యమానికి నాయకత్వం వహించిన ప్రజాసంఘం దళిత మహాసభ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి.

తెలుగు మరియు సంస్కృతం రెండింటిలోనూ పండితుడైన ఆయన అనేక కవితా సంపుటాలను సామాజిక శాస్త్రం, మతం తత్వశాస్త్రం చరిత్ర మరియు స్త్రీ అధ్యయనాలపై పుస్తకాలను ప్రచురించారు ఆయన ప్రధాన తెలుగు వార్తాపత్రికలు మరియు మ్యాగజైన్లలో క్రమం తప్పకుండా కాలమిస్ట్ గా ఉంటారు.

అంబేద్కర్ చూపు ఒకటే సత్యమని చాటుతూ తాను తిరుగుబాటుగా ఈ యుగం మాదేనంటూ బహుజన దర్శనంగా, ఉద్యమ నిర్మాతగా, పత్రికా సంపాదకునిగా, మహాకవిగా, గొప్ప రచయితగా, విమర్శకునిగా, నీతి నిజాయితీ నిబద్ధతకు వ్యక్తిత్వ నిర్మాణ దక్షితకు చిరునామాగా నిలిచిన ఒక అదృష్టం డా కత్తి పద్మారావు గారు.

1953లోజూలై 27న గుంటూరు జిల్లా ఈతేరులో దళిత మాల కుటుంబంలో పుట్టారు. అమ్మ మాణిక్యమ్మ, నాన్న సుబ్బయ్య. ఇద్దరూ వ్యవసాయ కార్మికులే. వారు సంవత్సరంలో ఆరు నెలలు ఈతేరులో వ్యవసాయ కూలీలుగానూ, మిగిలిన ఆర్నెల్లూ చీరాలలోని ఇండియన్ లీఫ్ టొబాకో డిపో (ఐఎల్‌టీడీ) లో కార్మికులుగా పనిచేసేవారు. తాత కట్టా రాఘవులు, చీరాల ఐఎల్‌టీడీలో మేస్త్రీ.

పేరాలలోని శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణ హైస్కూలులో చదివారు. చీరాల పౌర గ్రంథాలయం, ఆపైన పొన్నూరు కాలేజీలోని లైబ్రరీలో చదివారు. పొన్నూరులోని శ్రీభావనారాయణస్వామి సంస్కృత

కళాశాలలో చేరారు. లక్ష్మీపార్వతి, ఐ. వెంకట్రావు, కె. కృష్ణకుమారి మొదలైన వాళ్లంతా పొన్నూరు కాలేజీలో 'భాషాప్రవీణ' కోర్సులో ఈయనకు సహాధ్యాయులు. తరువాత పొన్నూరు కాలేజీలోనే తన గురువుగారు కొండవీటి వెంకటకవి స్థానంలో అధ్యాపకునిగా పనిచేశారు.

## కత్తి పద్మారావు గారి రచనలు...




- జన గీతం
- హేతువాద సత్యాలు
- కులం పునాదులు
- సాంఘిక విప్లవ రచయితలు
- కులం సంఘర్షణలు
- ఉమెన్ అండ్ కాస్ట్ ఆఫ్ ఇండియా
- జైలు గంటలు
- దేశం డైరీ విముక్తి గీతం సాంఘిక విప్లవ మూర్తి రిజర్వేషన్లు సోషల్ అండ్ ఫిలాసికల్ మూమెంట్స్
- దళిత ఉమెన్, దళితుల చరిత్ర,
- చార్వాక దర్శనం రక్త క్షేత్రం భారతీయ సంస్కృతిలో స్త్రీ కులం ప్రత్యామ్నాయ సంస్కృతి దళిత సాహిత్య వాదం జాషువా



- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
- ద విజినరీ ఇంగ్లీష్ క్యాస్ట్ అండ్ ఆల్టర్నేటివ్ కల్చర్ ప్రత్యామ్నాయ సంస్కృతిలో పెరియార్ మేళ
- జాషువా సామాజిక తత్వం నల్ల కలువ దళితుల చరిత్ర నీలి కేక బీసీల సామాజిక చరిత్ర ,చార్వాక దర్శన్ దళితుల చరిత్ర మూడవ భాగం
- బౌద్ధ దర్శనం, జర్నీ టు వర్డ్స్ దళిత డిగ్రీ టీం అంబేద్కర్ గాంధీ అంబేద్కర్ మాక్స్ పూలే ముళ్ళ కిరీటం అంబేద్కర్- బుద్ధుడు పితృస్వామ్య వ్యవస్థలో స్త్రీ...

ఇలా ఎన్నెన్నో పుస్తకాలు ... ముద్రణ కాని పుస్తకాలు మరెన్నో.....

వారు నిరంతరం సమాజంలోని రుగ్మతలను ఎండగడుతూ, తన కలం, గళంతో బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పోరాడుతున్న మహామనీషి.

- ఎంత రాసినా తరగని జీవితం వారిది.
- వారు పొందిన అవార్డులు కోకొల్లలు.
- సన్మానాలు లెక్కించలేనంత
- బిరుదులు చెప్పలేనంత
- పోరాటాలు, ఉద్యమాలు,
- కులాంతర వివాహాలు , ఎన్నని చెప్పగలం
- అన్ని చైతన్య వంతమైన కార్యక్రమాలు.
- వారి పరిచయం చాలా సంతోషం.



# డాక్టర్ రాధాకుసుమ

**వ్యవస్థాపక అధ్యక్షులు,**
**కుసుమ ధర్మన్న కళాపీఠం**

